# దుర్భరం

## పోలాప్రగడ రాజ్యలక్ష్మి

పడమటి కొండమీద, ఎర్రజీరలుగా మిగిలిపోయిన ఆ కాస్త వెలుతురూ కూడా అంతరించడంతో లోకం పూర్తిగా చీకటి గొంతులోకి జారుకుంటుంది. వెలుతుర్ని మింగుతూన్న చీకటికి సాయం, ఆకాశంలో అక్కడక్కడ నల్లని మబ్బులు కూడా వ్యాపించసాగాయి.

అప్పుడే. ఆకాశంలో ఓ చుక్క మెరిసింది. పొలం గట్టుమీద కూర్చుని ఆకాశం వైపు యెంతో ఆత్రంగా చూస్తోన్న మాధవయ్య కళ్ళు కూడా ఆ చుక్కని చూసేసరికి మెరిశాయి. మిలమిలా మెరుస్తున్న ఆ చుక్కే తన 'చుక్కి' అని మాధవయ్య నమ్మకం! అనుమానం లేదు. ఆ చుక్కలో తన చుక్కి ఎన్నిమార్లో కనిపించింది. 'ఓ మారు వయ్యారాలుపోతూ, మరోమారు ముద్దుగా మూతి తిప్పుతూ ఇంకోసారి ఎగిరే పైటని అదిమిపట్టుకుంటూను.

అందుకే ,ఆ చుక్కకోసం మాధవయ్య పగలంతా వేచి వుండడం.

నిజానికి మాధవయ్యకి పగలంతా చీకటే!

చీకటిపడి, ఆకాశంలో మిల మిలా మెరుస్తూ ఆ చుక్క కనిపించాకే అతని బ్రతుకులో ఒక సన్నని వెలుగు కిరణం, అతని హృదయంలో ఒక నల్లని కాంతిరేఖా ప్రకాశించడం. ఆ చుక్కని చూస్తూ రాత్రంతా గడిపేస్తాడు మాధవయ్య. ఒక్కొక్కప్పుడు వుండబట్టలేక 'చుక్కి' అని అరుస్తాడు. ఇంకోసారి అందకుండా ఆకాశంలో మిగిలిపోయిన తన చుక్కి కోసం పసివాడిలా వలవలా ఏడుస్తాడు.

ఏ నల్లని మేఘమయినా వచ్చి ఆ చుక్కని కమ్మేస్తే కోపంతో పిచ్చిగా కేకేస్తాడు. "ఏయ్! కరుణాకరం! నా చుక్కని మింగెయ్యకు. నిన్నే....నా చుక్కని మింగకు...." కళ్ళు ఎర్రగా కణకణలాడి పోతోంటే, కోపంతో ఊగిపోతూ, పిచ్చిగా అలా అరచి ఒక్కొక్కప్పుడు నీరసంగా కూలబడిపోతాడు మాధవయ్య.

అలా పొలం గట్టుమీద పడిపోయిన మాధవయ్యని, తెల్లారి ఏ శేషయ్యో యింటికి చేరుస్తూ వుంటాడు.

పాత జ్ఞాపకాలు ముళ్ళపొదల్లా గుండెల్లో కదులుతోంటే, మాధవయ్య అలాగే కన్నీళ్లు కారుస్తూ కూర్చుండిపోయాడు. భుజంమీద పాలకావిడతో ఇంటికి మరలుతోన్న శేషయ్య ఆగి, చీకట్లో బాగా పరకాయించిచూసి "ఏరా మాధవయ్యా రా ...రా.... ఇంటికి పోదాం.... కటడి పోయింది'' అన్నాడు. మాధవయ్యకి అలనంలేదు. శేషయ్య దగ్గరగావచ్చి బుజం మీద చెయ్యేసి కుదుపుతూ "లేరా....లెమ్మంటుంటే....అంతా వెళ్ళిపోయారు. రాములోరి గుడికాడ, మన ఎం. ఎల్యే. గారు మాటాడతారంట—ఇందాం నడు'' అన్నాడు.

మాధవయ్య నిట్టూర్చి ''కాస్సేపు తాలిస్తాను. నువ్వు పద'' అన్నాడు. శేషయ్య కదలలేదు. మాధవయ్య విరక్తిగా "నేనెంత సేపు వుండిపోతే ఎవరు కాదన్నారు? అయినా నా కోసం ఇటిదగ్గర ఎదురుజూసే వాళ్ళు ఎవరున్నారని?'' అన్నాడు. ఆ మాటలకి శేషయ్య గుండెలు జాలితో నిండిపోయాయి. చెయ్యి అందించి మాధవయ్యని లేవదీస్తూ, "నామాట విను. జరిగిపోయింది మళ్ళీమళ్ళీ జ్ఞాపకం తెచ్చుకుంటూ ఎన్నేళ్లు బాధపడితే ఏం లాభం చెప్పు?'' అన్నాడు. మాధవయ్య జవాబుచెప్పలేదు. బరువుగా శ్వాస వదిలాడు. ...తే.

ముందు శేషయ్యా, ఆ వెనక అడుగులో అడుగు వేసుకుంటూ మాధవయ్య నడుస్తున్నారు. ఊళ్లో ఒకటి రెండు గుడ్డిదీపాలు మినుకు మినుకుమంటూ దూరానికి కనిపిస్తున్నాయి. ఎమ్ ఎల్. ఏ. గారి మైకు ఉపన్యాసాన్ని గాలి మోసుకువస్తుంది. కాని ఆయన మాటలేవీ స్పష్టంగా ఇవీ అని అర్థంకావడం లేదు.

మెల్లగా అడుగుపడుతోన్న మాధవయ్య గుండెల్లో కొండంత బాధ. మెదడులో గత స్మృతులు రేపుతోన్న మంటలు.

సరిగ్గా ఆ రోజునకూడా ఇలాగే సంధ్య చీకట్లు కమ్మి ఆకాశం అక్కడక్కడ నల్లని మేఘాలతో నిండివుంది. ఏవో లొల్లాయి పదాలు పాడుకుంటూ పొలంనుంచి సరదాగా బయలుదేరి ఇల్లు చేరుకునేసరికి, ఇంటినిండా చాలామంది ఆడవాళ్లు గుమికూడి వున్నారు. ఏమయిందో తనకి అర్థంకాలేదు. ''ఏమైంది? ఎందుకు మీరంతా వచ్చారు?....చుక్కి....నా చుక్కి ఏదీ?'' అంటూ ఆదుర్దాగా లోపలికి వెళ్లబోయాడు. పక్కింటి సీతంబామ్మ ఎదురొచ్చి ''మాధవయ్యా, ప్రసవం కష్టమయేలా వుంది....వేగిరం పట్నం ఆసుపత్రికి తీసుకెళ్ళు చుక్కిని'' అంది. తనకి నెత్తిమీద పిడుగు పడ్డట్టయింది. ఏం చెయ్యాలో తోచలేదు. ఈ చీకట్లో చుక్కిని పట్నం తీసుకెళ్లాలి. ఎలా? ...

చివరకి సలహా యిచ్చిన సీతంబామ్మే బండికూడా ఇచ్చింది. ఉన్న లేగదూడని ఓ కాడికికట్టి, రెండోకాడిని తన మెడమీద పెట్టుకుని, ఆ గూడులేని బండిమీద చుక్కిని కూచోబెట్టి పట్నం బయలుదేరాడు. బండిమీద కూర్చున్న చుక్కి, తెగ యాష్టపడిపోతోంది. మధ్యమధ్య తను ధైర్యంచెబుతూ "ఇదిగో వచ్చేశాం...ఇంకో పదిబారలు" అంటూ, ఉండుండి పక్కనున్న లేగదూడని అదలిస్తూ, చివరకి ఎలాగయితేనేం పట్నం చేరుకున్నాడు. అప్పటికే సన్నటి తుంపర

బయలుదేరిన వాన, పెద్ద పెద్ద చినుకలుగా మారింది. "ధర్మాసుపత్రి ఎక్కడ ఎక్కడ" అని అడగ్గా అడగ్గా ఎవరో దరమాత్రుడు చూపించాడు "యిదే గవర్నమెంటు ఆసుపత్రి" అంటూ.


అప్పటికే పెద్దగేటు వేశేసారు. చిన గేటు మాత్రం తెరచివుంది. గేటులోపల, దూరంగా చీకట్లో తెల్లగా నిలబడ్డ ఆసుపత్రిని చూసే సరికి కొండంత ధైర్యం వచ్చింది తనకు. "చుక్కీ ఆసుపత్రికి వచ్చేశాం. బాధపడకు. డాక్టరుబాబుతో చెప్పి లోపలికి తీసుకెళ్తాను. ఇక్కడే వుండు" అంటూ చిన్నగేటు తోసుకుని లోపలికి వెళ్ళాడు. "ఇంక చుక్కికి ఏం భయంలేదు. ఇంతపెద్ద ఆసుపత్రుంది" అనుకుంటూ వరండాలవైపూ గదులవైపూ ఆశగా వెదుకుతున్నాడు. ఎక్కడా ఎవరూ, కన్పించటంలేదు. ఒక్కొక్క గదిలో చూస్తూ అరుస్తున్నాడు. మనుషులెవ్వరేనా కనిపిస్తారేమో, డాక్టరుగారు యెక్కడ అని అడగాలనుకున్నాడు. కాని యెవరూ కనిపించడంలేదు. ఏమీ తెలియని తనకి ఏం చెయ్యాలో తెలియలేదు. బండిలో చుక్కి ఏం బాధపడుతోందో. ఏం దిక్కుతోచక ఆదుర్దాగా అటూ యిటూ తిరుగుతోన్న తనకి, దేవతలాగా వో నర్సు కనిపించింది. తెల్లని గౌనులో, చేతిలో దొప్ప గ్లాసు పట్టుకుని, యిటే వస్తోంది. వస్తూనే "ఎవరు నువ్వు?" అంటూ గద్దించి అడిగింది తనని.

అంతాచెప్పి చివరకి "అయిదారు గంటల నుంచి నెప్పులతో బాధపడిపోతోంది చుక్కి. వచ్చి చూడవా చెల్లెమ్మా" అంటూ ప్రాధేయపడ్డాడు. నర్సు ఎగాదిగా చూసింది. మోకాలి పైకి కట్టిన పంచె, బిగుతుబనీనూ, చంకకి కావడి__ ఇదంతా చూడగానే అర్థమయింది 'పేదవాడనీ ప్రపంచం తెలియని వాడనీను' అందుకే, వెళుతూ వెళుతూ వెనక్కి తిరిగి అంది. "ఆ ఎనిమిదో వార్డుకి తీసుకెళ్ళు" అని__

తనకా మాట అర్థంకాలేదు. అందుకే వెనకాలే వెళ్ళి అడిగాడు. "ఆ కనిపించే గదిలోకి తీసుకెళ్ల__డబ్బు ఏమయినా తెచ్చేవా" అంది నర్సు.

తను తబ్బిబ్బుపడి "డబ్బా? ....ధర్మాసుపత్రి అని చెప్పారు అంతా!" అన్నాడు. "ఊ" అని ఈసడింపుగా చూసి విసవిసా నడిచి వెళ్ళిపోయింది నర్సు.

తను పరుగు పరుగున గేటు తీసుకొని




బయటికి బండి దగ్గరికి వెళ్ళాడు. "రాయే చుక్కీ....నరసమ్మ నిన్ను తీసుకురమ్మంది. నీకింక బయంలేదు" అంటూ నెమ్మదిగా చుక్కిని నడిపించుకుంటూ వరండాలోకి తీసుకువచ్చాడు. ఏ గదిలోకి తీసుకువెళ్లాలో తెలియలేదు. అన్ని గదుల్లోనూ మంచాలు వున్నాయి. ఆ మంచాలమీద పడుకుని వున్నారు. ఒకటి రెండు గదులు మాత్రం మూసి వున్నాయి.

ఏం చెయ్యాలో తోచక, యిందాకటి నరసమ్మ కనిపిస్తుందేమోనని అటూ యిటూ తిరుగుతున్నాడు తను. మూలుగుతున్న చుక్కితో "కాసేపు ఓర్చుకో. నరసమ్మ వచ్చేస్తుంది. నిన్ను డాకటేరు బాబుకి చూపిస్తుంది. ఆ బాబు సూదిమందు వేస్తాడు__ అంతే, బాబు పుడతాడు. అంతా హాయిగా యింటికి వెళ్ళిపోదాం. నా బంగారు చుక్కివి కదూ. కొంచెం ఓర్చుకో...." అంటున్నాడు మధ్య మధ్యలో.

ఎంతకీ నర్సమ్మ రావడంలేదు.

చుక్కి బాధ యెక్కువై మెలితిరిగిపోయి, మూలగుతూ కుప్పగా కూలబడిపోయింది.

"చుక్కీ బాధపడమాకే! నేను చూడలేను? డాకటేరుబాబు ఎక్కడున్నాడో చూసి తీసుకువస్తాను వుండు" అంటూ తను ఆ చీకట్లో బయలుదేరాడు డాకటరుబాబు ఎక్కడుంటాడో ఎవరిని అడగడం? చివరికి వరండాలో మూలని పడుకునివున్న ఓ ఆసామీని లేపి అడిగాడు. అతను లేవకుండా "ఏం దయ్యా గొడవ? నిద్రపోతుంటేనూ!" అంటూ గదిమాడు.

తనకి ఏం పాలుపోలేదు. ఏవిటి చెయ్యడము? పల్లెటూరులో అయితే యిరుగూ పొరుగూ అయినా సాయం చేద్దురు. వాన కొంచెం పెద్దదయింది. ఆకాశంలో మేఘాలు ఇంకా దట్టంగా కమ్ముకుంటున్నాయి. అన్నింటినీ మేఘాలు మింగేశాయేమో ఒక చుక్క అయినా కనిపించడంలేదు. బయటనుంచి, బండికి కట్టి తీసుకువచ్చిన లేగదూడ అరుస్తోంది. ఇక్కడ చుక్కి గుట్టుగా బాధని అణచుకుంటూ మూలుగుతోంది. లేగదూడకి ఆకలిగా వుందో, దాహంగావుందో, ఏవైతే మటుకు ఏం చెయ్యగలడు తను. దూడమళ్ళీ అరిచింది. "నీ పరిస్థితీ నా పరిస్థితీ ఓలాగే వుందిలే" అనుకున్నాడు.

ఇంతట్లోకే గేటు దగ్గరకి ఏదో చిన్నకారు వచ్చి ఆగింది. కారు హారన్ వినేసరికి, ఇందాకా తను ఎంతలేపినా లేవని వరండాలో వాచ్‌మన్, ఒక్క వుదుటున లేచివెళ్ళి, పెద్ద గేటు తీశాడు. కారు లోపలికి వచ్చింది. కారులైట్లు చూసేసరికి అంతవరకూ గదుల్లో ఆరిపోయి వున్న లైట్లన్నీ వెలిగాయి. అప్పటిదాకా కనిపించకుండా ఎక్కడెక్కడో ఉన్న నర్సులు ముగ్గురు నలుగురయితే, గబగబా కారు దగ్గరికి పరిగెట్టుకుని వచ్చారు.

కారులోంచి నెలలునిండిన ఒక ఖరీదైన అమ్మగారిని సుతారంగా దింపి, ఇద్దరు నర్సులయితే నెమ్మదిగా నడిపించుకుంటూ అతి జాగ్రత్తగా లోపలికి తీసుకువెళ్ళారు. వెనకాలే మరోకారు వచ్చి ఆగింది. ఆ కారులోంచి, మెళ్ళో స్టెతోస్కోపుతో డాక్టరు బాబు దిగాడు. ఆయన్ని చూసేసరికి దేవుణ్ని

చూపినట్లయింది తనకి. 'డాక్టరు బాబూ' అంటూవెళ్ళి ఆయన కాళ్ళని చుట్టేశాడు.

''ఎవరూ!....ఏవిటి!'' అని ఆయన అ[illegible]దమే తడవుగా "బాబుగారూ....నా ఆడ[illegible] ప్రసవించలేక మద్దేలనుంచి బాధపడిపోతుం[illegible] అదిగో అక్కడ వరండాలో కూర్చోబెట్టాన రక్షించండి బాబూ!'' అంటూ బావు[illegible]మన్నాడు.

డాకటరుబాబు "నీ భార్యకేం ఫరవాలే[illegible] భయపడకు'' అని తనకి ధైర్యంచెప్పినర్సుతో "ఆమెని కాస్సేపాగి పురిటి వార్డులోకి తీస[illegible]కురా'' అనిచెప్పి లోపలికి వెళ్ళిపోయాడు.

చుక్క వరండాలో బాధపడుతూనే వుంది "చుక్కబాధ తగ్గించు దేవుడా'' అంటూ తన వెయ్యి దేవుళ్ళకి మొక్కుతూ పక్క[illegible] కూచున్నాడు.

ఎంతకీ ఎవరూ రావడంలేదు.

చుక్కనీ, చుక్క బాధనీ పట్టించుకోవడం లేదు.

అయితే పక్క గదిలోంచి నర్సులూ, డాక్టరూ,హడావిడిగావున్న వయినం మాత్రం తెలుస్తోంది. నీళ్ళు, బేసిన్లు, కత్తులూ, పట్టకార్లూ; వీటి చప్పుళ్ళు వినిపిస్తున్నాయి. మనుష్యుల్ల మాటలేం వినిపించకుండా, అతి గంభీరంగానూ, భయం భయంగానూ కాలం గడుస్తోంది. ఉన్నట్లుండి ఆ గదిలోంచి 'కేర్' మంటూ పసిపాప ఏడుపు వినిపించింది. అంతవరకూ, మొదటి కారులో వచ్చినాయన, కారుకి జేర్లాబడి కాలుస్తూన్న సిగరెట్‌ని కింద పడేసి, సంతోషంగా వరండావేపు రాసాగాడు.

పసిపాప కేర్‌మన్న శబ్దం, గదిలోంచి రాగానే, ఇవతల వరండామీద మూలుగుతున్న చుక్క, ఒక్కక్షణం మూలుగు ఆపి, తన కళ్ళల్లోకి మురిపెంగా చూసింది. మళ్ళీ అంతలోనే 'అబ్బా' అంటూ బాధతో ఉంగలు చుట్టుకుపోయింది.

ఆపరేషన్ హాలుకి అవతలగావున్న గదిలో లైటు వెలిగింది. గాజు తలుపులోంచి అందించిన నోట్లకట్టని మరోచెయ్యి అందుకొంది. నర్సు పెదిమలమీద డాక్టరు పెదిమలు ముద్రలేశాయి.

గాజు తలుపులోంచి నీడలుగా కదులుతూ కనిపిస్తూన్న ఆ దృశ్యం చూసేసరికి తనకి వళ్ళంతా ముళ్ళకంప గుచ్చుకొన్నట్లయింది. ఇంతలో పక్కనున్న చుక్క ''అబ్బా!'' అంటూ అరచి బాధకి తట్టుకోలేక నేలమీదకి ఒరిగిపోయింది. దాంతో హాస్పిటల్ అంతా దద్దరిల్లేటట్లు 'డాక్టరుబాబూ!' అంటూ పిచ్చిగా అరిచాడు తను. ఆ కేకకి, ఏవయిందో అర్థం కాక, గబగబ అంతా తను వున్నచోటుకు వచ్చారు. హాస్పిటల్ గదుల్లో లైట్లన్నీ వెలిగాయి.

డాక్టరుబాబు వచ్చి చుక్క చెయ్యిజూసి తనతో ''ఏం ఫరవాలేదు. కంగారు పడకు. నీరసం వచ్చింది. అంతే. ముందు యీ మందులు తీసుకురా'' అంటూ ఓ చీటీరాసి యిచ్చాడు.

ఆ చీటీ తీసుకుని ఎక్కడికి వెళ్ళాలో ఏం చెయ్యాలో తెలియక తను అటూ యిటూ దిక్కులు చూస్తూంటే నర్సు చెప్పింది "గేటు దాటాక రోడ్డుకు అటుగా మందుల కొట్టు వుంటుంది. అక్కడికెళ్ళి మందులు పట్రా- ఈలోగా నీ భార్యని లోపలికి తీసు[illegible] అని.


ఆ చీటీ తీసుకొని, అదిరే గుండెని ఎడం చేత్తో రాసుకుంటూ, పరుగు పరుగున గేటు దగ్గరకు వచ్చాడు. చూస్తే, బండీ దూడా లేవు. అరిచి అరిచి బండిని లాక్కుంటూ పోయినట్టుంది. ఎరగని ఊళ్ళో ఈ అర్థరాత్రి వేళ ఎక్కడికని వెళ్ళి వెధకడం, ఎవర్ని అడగడం? దిగులుగా చూశాడు. తన చేతిలోని చీటీకేసి చూసుకున్నాడు. దాన్ని పదిలంగా గుండెలికి అదుముకున్నాడు. "బండీ దూడా పోతేపోయాయి. నా చుక్క బతికితే అదేచాలు'' అనుకున్నాడు.

నర్సు ఆనమాలుచెప్పిన మందుల కొట్టు వైపు పరిగెట్టాడు. హమ్మయ్య! మందుల కొట్టు తిసేవుంది. లోపల లైటు వెలుగుతోంది. ఓ తలుపురెక్క ఇంకా తెరిచివుంది. సగం తెరిచివున్న ఆ గుమ్మంలోంచి కొట్టులోకి వెళ్ళబోయిన వాడల్లా ఆగిపోయాడు.

గుప్పుమంటూ బ్రాందీ వాసన కొట్టింది.

ఇది సారా షాపా?....మరి మందులషాపు అందేవిటి నర్సు?....అనుమానంతో అటూ ఇటూ ఊగి చివరకి ఎటూ తేల్చుకోలేక "బాబుగారూ'' అంటూ పిలిచాడు తను.

"ఎవరదీ? వాచ్‌మేనా! మందులు తెచ్చావా? రా-నీ కోసమే కూచున్నాను'' అంటూ లోపల్నుంచివచ్చిన జవాబు తనకి అర్థంకాలేదు. పైగా ఆ జవాబిచ్చిన వ్యక్తి



మాటలు, ముద్దముద్దగా వున్నాయి గవర్న మెంటు ఆసుపత్రిలోమందులన్నీ శ పిల్స్‌తో సహా, ఆ మందులషాపులోకి వె తిరిగి ఎఱ్ఱని ద్రవరూపంలో డాక్టర్ ణాకరం గారి దగ్గరికి వస్తాయనీ, ఆసుపత్రి ందుల్ని అందుకోడంకోసమే, అతనలా అర్థరాత్రి వరకూ జాగారంచేస్తూకూర్చున్నా ,తనకేం తెలుసు?

అందుకే అతని, ముద్దముద్ద మాటలకి జవాబుగా "బాబుగారూ-చీటీ ఇ గో-మంది ప్పించండి" అన్నాడు తను— 'ఇప్పుడు మందేమిటి?" అంటూ షాపు యజమాని విసుగ్గా ఇవతలకి వచ్చి తననీ తన రూపాన్నీ చూసి "ఊ....డబ్బు తెచ్చావా?" అన్నాడు.

"ఆ....తెచ్చావండి"అంటూ ంటినికట్టి

కోండి-మందివ్వండి బాబూ మా చుక్కి-కీ.... మందు లేకపోతే చుక్కి-...." అంటూ బావురు మన్నాడు.

"ఏవిటి నీ గొడవ? పుణ్యం పాపం ఏవిటి? ఇదేం ధర్మసత్రం అనుకున్నావా?.... వెళ్లు... వెళ్లు" అంటూ ఆయన స్నేహితులవైపు తిరిగాడు.

తనకి దుఃఖం ముంచుకొస్తోంది. గుండె బరువుగా వుంది. చినుకులు మరీ యెక్కు వయాయి. ఉండుండి ఆకాశం తళుక్కుమం టోంది. ఏం చెయ్యాలో దిక్కుతోచడం లేదు. మందు పట్టికెళ్ళకపోతే చుక్కి ఏమైపోతుంది?....తనకి ఏడుపు ఆగలేదు. నోటికి గుప్పెళ్లు అడ్డంపెట్టుకుని ఎక్కెక్కి ఏడుస్తూ 'చుక్కి' అని అరిచాడు.

వరండా దగ్గరికి వచ్చాడు.

చుక్కి....తన చుక్కి ఏదీ?....ఇందాకొ యీ వరండాలోనే కదా వుంది? ఏ నరసమ్మైనా లోపలికితీసికెళ్ళిందా? ఆటూ ఇటూ చూశాడు. అన్ని గదుల్లోకీ వెళ్లాడు. ఎవ్వరూ కన్పిం లేదు. ఆఖరికి లైట్లుకూడాలేవు. ఈ గదిలోంచి ఆగదిలోకి, యీ వరండాలోంచి ఆ వరండా లోకి అలా కలయదిరుగుతూ, మధ్యమధ్యలో చుక్కి అని కేకవేస్తూ, వెతికిన చోటే వెతు కుతూ ఆసుపత్రి అంతా తిరుగుతున్నాడు. వానజోరు ఎక్కువైంది. భయంతో తన గుండె కూడా వేగంగా కొట్టుకోసాగింది ... మందుసీసాని మాత్రం గట్టిగా గుండెలకి అదుముకొని వున్నాడు.

తిరుగుతూనే వున్నాడు.



వున్న వంచెకొంగులోంచి ముడి ప్పు, రెండు రూపాయలనోటూ చిల్లరా, టే మీదవున్న మన్నటి గాజువలకమీద పెట్టాడు తను.

షాపు యజమాని మందుసీ టేబిల్ మీద గట్టిగా చప్పుడు చేసి పెడుతూ "పన్నెండు రూపాయల ఇరవై పైసలు" అంటూ అరిచాడు.

"అమ్మో-అన్నిడబ్బులు నా ద ఏవీ?" అన్నాడు తను.

"లేకపోతే మందు యె డనుంచి వస్తుంది?....వెళ్ళువెళ్ళు" అంట మందు సీసాని తిరిగి అతను షెల్ఫులో పెట్టేశాడు.

తను చిల్లరంతా లెఖ్ఖపెట్టాడు. లెఖ్ఖపెట్టి అవన్నీ అతనికి అందిస్తూ "బాబు రూ-మీకు పుణ్యం వుంటుంది, ఈ డబ్బు న్నీ తీసు

షాపుయజమాని విసుక్కుంటూ "ఏవిటా ఏడుపు? చుక్కి ఎవరు?" అన్నాడు.

"నా పెళ్ళాం బాబయ్యా-పురిటికని పల్లె నుంచి తీసుకువచ్చాను....డాటరుబాబు మందు తెచ్చుకో అని యీ చీటీ ఇస్తే...." ఏడుస్తూ ఆపైన చెప్పలేక ఆగిపోయాడు.

"ఊ....అయితే పట్టికెళ్లు మందు.... మిగిలిన డబ్బులు రేపు తెచ్చిపెట్టు....ఏం వినిపించిందా?.... రేపు తెచ్చియివ్వాలి."

"దణ్ణంబాబూ...కనికరంగల మారాజువి. అలాగే తెస్తా—నిజాయితీలేని బతుకు ఏం బతుకు బాబూ-రేపు తప్పకుండా మిగిలిన డబ్బు తెచ్చియిస్తా....వస్తాబాబూ" అంటూ ఆ సీసాని గుండెలకి ఆప్యాయంగా అదుము కుని, వానలో పరుగుపరుగున ఆసుపత్రి

గంటలు గడుస్తూనే వున్నాయి.

ఇందాకటి అలికిడీ, లైట్లూ, కార్లూ ఏం లేవు.

అంతా నిశ్శబ్దం.

గుండెలు బద్దలయేటంత భయంకర నిశ్శబ్దం—

కాళ్లు తేలిపోతున్నాయి-చుక్కి యెక్క డుందో తెలియడంలేదు. చెప్పేవాళ్లు కూడా ఎవరూలేరు-బాబు పుట్టాడో పాపపుట్టిందో— నీరసం, ఆదుర్దా-వీటితో నరాలు ఏకతోడుకు పోతున్నాయి. అయినా ఆసుపత్రి అంతా అలంగం తిరుగుతూనే వున్నాడు-మధ్య మధ్య 'చుక్కి' అని అరుస్తోనే వున్నాడు.

తెల్లారింది.

మళ్ళీ నెమ్మది నెమ్మదిగా ఆసుపత్రి అంతా

కళ్లు తెరచింది.... తెల్లని గౌన్లు వేసుకున్న నర్సులూ, స్టెతోస్కోపులు మెళ్ళో వేసుకుని అటూ ఇటూ కదులుతూన్న డాక్టర్లూ అందరూ ఎవరి హడావుడిలో వాళ్లు వున్నారు. ఒక్కళ్ళూ తన గొడవ పట్టించుకోవడంలేదు. అక్కడికి కనిపించిన ప్రతి నర్సునీ; డాక్టరునీ అడుగుతూనేవున్నాడు. "నా చుక్కి ఎక్కడ?.... ఎక్కడుందో చెప్పండి బాబూ" అంటూ__ ఇలా అందరినీ అడగ్గాఅడగ్గా ఒక డాక్టరు కాలోలు తన బాధ చూడలేక "వుండు నైట్ డ్యూటీ యెవరో తెలుసుకుందాం" అన్నాడు. తర్వాత కాస్సేపటికి వచ్చి "నైట్‌డ్యూటీ కరుణాకరంది-డ్యూటీ బుక్‌లో రాసివుంటారులే" అంటూ పుస్తకం తెరిచి చూశాడు.

ఏం చెప్తారో అని, తను ఎదురుగుండ నిలబడ్డాడు. నర్సుని పిలిచి, ఆమెతో యేదో ఇంగ్లీషులో చెప్పి "వెళ్లు-ఆ నర్సుతో వెళ్లు" అని ఆ డాక్టరుగారు తనని ఆమెతో పంపించాడు.

నర్సు తనని తిన్నగా శవాల గదికి తీసుకెళ్ళింది.

చుక్కి శవం చూసేసరికి, గుండె భగ్గుమండిపోయి బేరుమని ఏడ్చేశాడు.

"చుక్కీ చచ్చిపోయావా? యీ మా మందిప్పించలేదని ఎల్లిపోయావా? నువ్వు లేకుండా నేనెల్లా బతికేదే చుక్కీ" అంటు గుండె పగిలిపోయేలా శవంమీద పడి యేడ్చాడు.

ఆసుపత్రిలో నర్సులూ డాక్టర్లతోబాటు గోడనివున్న బాపూజీ బొమ్మకూడా తనవైపు జాలిగా దిగులుగా చూసింది. చుక్కిమీద రాలిన రెండు కన్నీటిబొట్లూ, తనవో బాపు ఫోటోలోంచి రాలినవో అంతుపట్టలేదు చుక్కి శవాన్ని బుజంమీద వేసుకుని గుండెల్లో మంటలకి తల్లడిల్లిపోతూ హాస్పటల్ దాటి బైటికి వచ్చాడు. షాపు యజమానికి, మందు సీసా ఇచ్చేస్తూ, "ఇదిగో బాబుగారూ మీ మందు-ఇంక అవసరంలేదు-నేను పేదోణ్ణి కదూ-మందు యిప్పించలేనని నా మీద జాలిపడి నా చుక్కి ఎల్లిపోయింది" అంటు బావురుమని గుండె చెరువయేలా ఏడ్చేశాడు తను.

ఆయనా సీసా తీసుకుంటూ "గుండె పగిలి చచ్చిపోతావు. అంతలా ఏడవకురా అన్నారు భయపడుతూ....

"నేనెందుకు ఏడవడం?.... అదిగో చుక్కి ఆ చుక్కల్లో కలిసిపోయింది..అదిగో నా చుక్కి! చుక్కి...."

డబ్బుమని పడిపోయిన మాధవయ్యని చూసి, కంగారుగా పాలకావిడి పక్కనపెట్టి "మాధవయ్యా .... మాధవయ్యా" అంటూ కుదిపాడు శేషయ్య. మాధవయ్యలో చలనం లేదు. భయంతో గుండెమీద చెవిపెట్టి వినబోయిన శేషయ్యకి గుండె చప్పుడుకంటే ఊళ్ళో రాములోరి గుడిదగ్గర మైకు ఉపన్యాసం ఇస్తోన్న ఎమ్.ఎల్.ఏ. గారి మాటలే గట్టిగా వినిపించసాగాయి.

"ధనవంతులకీ బీదవాళ్ళకీ సమానంగా న్యాయం జరగాలి. ఇంకా యెంతో జరగవలసింది వుంది. బీదలకోసం పట్టాలు ఇప్పించాం-ఇళ్లు కట్టించాం. ధర్మాసుపత్రులు కట్టించాం...."

ఇలా పెద్ద ధ్వనిల్లా చెవిలోవచ్చి పడుతూన్న ఉపన్యాసం హోరులో, శేషయ్య యెంత ప్రయత్నం చేసినా మాధవయ్య గుండె చప్పుడు వినిపించడమేలేదు-అంతవరకూ ఆకాశంలో మిలమిలా మెరిసిన చుక్కకూడా కనిపించలేదు-నల్లని మేఘం ఆకాశాన్ని ఆవరించింది కాస్సేపట్లో, యేం ఉరుములు ఉరుముతాయో.

ఏం మెరుపులు మెరుస్తాయో

ఏం వాన కురుస్తుందో ఏమో కాని,

ప్రస్తుతం భూమీ, ఆకాశం, అంతా మాత్రం గాఢాంధకారంగా వుంది__

ఆకాశంలో చుక్కా, నేలమీద బక్కచిక్కిన మాధవయ్యలాంటి అర్భకపు బతుకులూ అన్నీ మాత్రం అంధకారంలో అలుముకుపోయాయి__

ఎమ్. ఎల్. ఏ.గారి ధర్మాసుపత్రి ఉపన్యాసం, సాగుతూనే వుంది, వర్తమాన పరిస్థితులకి దర్పణంగా__


అరుణా

ఆంగ్లభాషాస్వబోధిని

అరువది రోజులలో ఆంగ్లభాషను అభ్యసించండి

తెలుగు తెలిసిన వయోజనులు, స్త్రీలు, టీచరు సహాయము లేకుండా ఇంటివద్దనే వుండి ఇంగ్లీషు నేర్చుకోవడానికి మా "అరుణా ఆంగ్ల భాషా స్వబోధిని" కల్పతరువు వంటిది. మీ స్నేహితులతో ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకోవడానికి ఇంకెన్నో మీకు కావలసిన విషయాల్ని గురించి ఇందులో బొమ్మలతో సహా చక్కని తేలికైన ఉదాహరణలు వున్నాయి. మీ ఆంగ్ల భాషా విజ్ఞానము నిర్దుష్టంగాను, ధారాళంగానూ వుండేందుకు వీలుగా పూర్తి గ్రామరు పొందుపరచబడి వుంది. హైస్కూలు విద్యార్థులకు కూడా ఇది మిక్కిలి ఉపయోగకరమైనది.

త్రివర్ణ ముఖచిత్రంగల జాకెట్ కవరుతో__క్యాలికో బైండు__దాదాపు 700 పేజీలు

వెల: రూ. 12-00 పోస్టేజి రూ. 3-00 నేడే మీ కాపీకి M.O. చేయండి

V. P. P. పద్ధతి లేదు

SREE ARUNA BOOK HOUSE

103, Narayana Mudali St., Madras-1